# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

బుధవారం 04-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 182 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లలో భారీ పతనం
- ఒక్కరోజే 1048 పాయింట్లు 25 శాతం
కోల్పోయిన సెన్సెక్స్ మేర పెరిగిన వొలటాలిటీ ఇండెక్స్
- భారీగా నష్టపోయిన ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు

## దుబాయిలో చిక్కుకుపోయిన మంత్రి తుమ్మల




- ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం పశ్చిమ ఆసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు
- గగన తలాన్ని మూసివేసిన దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది.

# భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటోంది

- భారత్- కెనడా దేశ ప్రధానుల సంయుక్త ప్రకటనలో మోడీ
- యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు
- అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో చేరాలని కెనడా నిర్ణయం
- కెనడా నిర్ణయాన్ని స్వాగతించిన భారత ప్రధాని
- ఉగ్రవాదం పీచమణిచేలా రక్షణ రంగం, సముద్ర తీర భద్రతలో పరస్పర సహకారం పెంచుకోవాలని నిర్ణయం - ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆవిష్కరణల్లో విశ్వవిద్యాలయాల మధ్య కొత్త భాగస్వామ్యం

భారత్, కెనడా మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరు దేశాల మధ్య యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు కుదిరాయి. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అనంతరం రెండు దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో భారత్కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది.



## దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలి

- దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం ఎనలేనిది - ఆ దిశగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు పనిచేయాలి - కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు - సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చాం - ఆమె ఆశయాలు నిలపేలా పూర్తి స్థాయిలో అండగా ఉన్నాం



లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం నాడు వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్లో జరిగింది.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాది మంది భారతీయులు

- వారి భద్రతపై ఆందోళనలు తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తులు
- గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులతో ఎన్నారైలు ఇబ్బందులు


## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం



- ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!
- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం

## మహిళా భద్రత, సాధికారతకు సమగ్ర కార్యాచరణ


- సచివాలయంలో పలు కీలక శాఖలతో మంత్రి సీతక్క విస్తృత సమీక్ష
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాల వరాలు - స్పష్టం చేసిన మంత్రి సీతక్క



రాష్ట్ర సచివాలయం లో మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం అవలంబించాల్సిన నూతన విధానాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పలు కీలక శాఖల ఉన్నతాధికారులతో విస్తృత సమీక్షా సమావేశం సోమవారం నాడు నిర్వహించారు. మహిళా భద్రతను మరింత సమగ్రంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

## నల్లగొండ నుంచి ఫ్లోరైడ్ను పూర్తిగా నిర్మూలిస్తాం


- ఎస్ఎల్బీసీ సొరంగం పనులు వేగవంతం.. 2028 నాటికి పూర్తి లక్ష్యం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు కొత్త ఊపు, చెరువులు నింపే దిశగా అడుగులు- రహదారుల విస్తరణతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ జిల్లాలో దశాబ్దాలుగా ప్రజలను పీడిస్తున్న ఫ్లోరైడ్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. నల్లగొండ మండలం రాముల బండలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సందర్భంగా ఆయన జిల్లా అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై "కీలక వ్యాఖ్యలు చేశారు.

## చదువు కొనాల్సిందేనా..?

- 16 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోరా? - విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు - అంటే బడుగులకు చదువు దూరం చేయడమా..?
- బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించరా? బడా బడా కాంట్రాక్టర్ల బిల్లులు మాత్రం పాస్ చేస్తున్న సర్కార్
- చదువు పూర్తయినా.. సర్టిఫికెట్లు ఇవ్వని యాజమాన్యాలు
- ఫీజు బకాయిలు చెల్లించాలని ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 6న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తామని ప్రకటిస్తూనే.. విద్యారంగంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బడుగుల ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. బడా బడా కాంట్రాక్టర్ల బిల్లులు పాస్ చేస్తున్న ప్రభుత్వానికి పేదల విద్యకు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## క్యాతన్పల్లి ఘటనలో బాల్కసుమన్కు బెయిల్ మంజూరు

మంచిర్యాల జిల్లా క్యాతన్పల్లి ఘటనలో బీఆర్ఎస్ నేత బాల్కసుమన్కు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఆయనతోపాటు మరో ముగ్గురికి బెయిల్ మంజూరు చేస్తూ మంచిర్యాల జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 18న మంత్రి కాన్వాయ్పై దాడి కేసులో బాల్కసుమన్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు ఆదిలాబాద్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్పై విడుదలైనప్పటికీ.. ప్రతి ఆదివారం రామకృష్ణపూర్ పీఎస్కు రావాలని న్యాయస్థానం షరతు విధించింది.



## హైడ్రా పేరిట పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు

- హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.
- ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు.
- కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు.



# సంపాదకీయం



## తొలి తెలంగాణ

మహాకవి పంపన వంశానికి సంబంధించిన చారిత్రక, శాసనపరమైన, గ్రంథ పరమైన ఆధారాలను అనుసరించి చూస్తే చాలా విషయాలు వెల్లడవుతాయి. మల్లియ రేచన రాసిన 'కవిజనాశ్రయం', పంపన రాసిన 'ఆదిపురాణం', 'విక్రమార్జున విజయం' కావ్యాలలో ప్రస్తావించిన పద్యాలను అనుసరించి పంపన వంశక్రమం గురించి ఈ విధంగా చెప్పవచ్చు:

యజ్ఞయాగాది క్రతువులలో నిపుణుడైన మాధవ సోమయాజి పంపన వంశానికి సంబంధించి మనకు లభిస్తున్న తొలి ప్రధాన వ్యక్తిగా గమనించవచ్చు. ఆయన కుమారుడు అభిమాన చంద్రుడు, ఆయన కుమారుడు కొమురయ్య వేదవేదాంగ పారంగతుడిగా ప్రసిద్ధి గాంచిన వ్యక్తి. ఆయన కుమారుడు 'భీమపయ్య'. ఆయన సతీమణి 'అబ్బణబ్బె'. వారి కుమారుడు పంపన.

ఈ విషయాలన్నీ జినవల్లభుడి 'కురిక్యాల శాసనం'లో ప్రస్తావిస్తూ, మరొకవైపున 'భీమ తనుజం సమ్యక్త్వ రత్నాకరం పంపర్యానుజుడు' అని జినవల్లభుడి గురించి, జినవల్లభుడికి పంపనకి ఉన్న సోదరత్వాన్ని గురించి ఈ శాసనంలో ప్రస్తుతించడం జరిగింది. అలాగే 'కవిజనాశ్రయం'లో భీమన/భీమపయ్య ప్రసక్తి ఉంది. "ఆ భీమనాగ్రసుతుడే పంపన" అని పివీ పరబ్రహ్మశాస్త్రి లాంటి చరిత్రకారుడు కూడా తమ పరిశోధనలో నిర్ధారించారు.

వర ప్రసాదోదిత ధ్రువ శ్రీయుతుడై" అని ప్రస్తావించారు. దీంట్లో 'భీమనాగ్ర సుతుడు' అంటే పంపన అని అర్థమవుతుంది.

కాగా పంపన పూర్వీకుల గురించిన విషయానికొస్తే వారు మొదట 'వెంగిపళు' అనే ప్రాంతం నుండి నేటి తెలంగాణ ప్రాంతం (అప్పట్లో సబ్బినాడు)కు వలస వచ్చారని తెలుస్తోంది. అలాగే 'ఆదిపురాణం' ప్రథమాశ్వాసంలో 28, 29, 32 వ పద్యాలలో పంపన తనే స్వయంగా తన రూపు రేఖలు, గుణాల గురించి చెప్పుకోవడం విశేషం. ఈ పద్యాలలోని విషయాలను అనుసరించి పంపన శ్రీవత్స గోత్రీకుడని, దుందుభి నామ సంవత్సరంలో జన్మించాడని, వంకర తిరిగిన శిరోజాలతో, పద్మం లాంటి ముఖంతో సుందరంగా ఉండేవాడని చెప్పుకున్నాడు. ఈ దుందుభి నామ సంవత్సరం శాలివాహన శకం 902 తో సరిపోతుంది. కనుక ఈ ఆధారాలను అనుసరించి పంపన 902 వ సంవత్సరంలో జన్మించాడని నిర్ధారణ అవుతుంది. అలాగే పంపన సోదరుడు గురించిన విషయాలు కూడా కురిక్యాల శాసనం ద్వారా వెల్లడవుతున్నాయి. జినవల్లభుడు ఆయన సోదరుడుగా కురిక్యాల శాసనంలోని కందపద్యం స్పష్టం చేస్తుండగా, ఆనాటి చాళుక్యరాజు అరికేసరి ప్రభువుకి అనుంగు సహచరుడిగా పంపన గురించి తెలుస్తోంది.

ఇక ఆనాటి కాలంలో సాధారణంగా కవులు, సాహితీవేత్తలు జైన మతావలంబకులుగా ఉంటే, ప్రభువులు వైదిక మతాన్ని ప్రోత్సహించిన వారిగా ఉండటం విశేషం. అలాగే కవి కాలాదులను నిర్ధారించడానికి ఆయా రాజులు, చక్రవర్తులు, వారి పరిపాలన కాలాన్ని తీసుకోవడం సాధారణంగా చరిత్రకారుల కొలమానంలో కనిపిస్తుంది. ఆ లెక్కన చక్రవర్తి అరికేసరి వంశ వివరాలను పరిశీలిస్తే, దానికి మూడు ఆధారాలు మనకు లభిస్తున్నాయి. అవి:

(1) 'విక్రమార్జున విజయం' లోని విషయాలు.

(2) వేములవాడ శాసనంలో నిక్షిప్తమైన అంశాలు.

(3) ఫరబణి తామ్ర శాసనంలో లిఖించిన అంశాలు.

వీటి ఆధారంగా చాళుక్య వంశంలో మొదటి రాజు, యుద్ధమల్ల అనీ, ఎనిమిదవ రాజు రెండవ అరికేసరి అని మనకు స్పష్టంగా తెలుస్తోంది. ఆ లెక్కన రెండవ అరికేసరికి సమకాలికులుగా జినవల్లభుడు, ఆయన సోదరుడు పంపన ఉన్నారని కూడా వెల్లడి అవుతోంది. మరొకవైపున పంపన జైన మతాన్ని స్వీకరించిన వ్యక్తిగా ఆధినాథుని కథతో 'ఆదిపురాణం' రాసాడని, చక్రవర్తి రెండవ అరికేసరితో తనకు ఉండే ఆత్మీయబంధానికి సాహిత్య రూపంగా 'విక్రమార్జున విజయం' కూడా రాసాడని తెలుస్తోంది.

పంపనకు, బోధన్‌కు ఉన్న అనుబంధం గొప్పది. 'విక్రమార్జున విజయం' లోని (3.22) తృతీయాశ్వాసం లోని అంశాలను గమనిస్తే ఇది స్పష్టంగా తెలుస్తుంది. ఈ ఆశ్వాసంలో పంపన ఏకచక్రపురం నగరాన్ని వర్ణిస్తాడు. ఆ వర్ణన లోని విశేషాలను బట్టి ఈ నగరానికి పూర్వం బహుధాన్య పురి, పోదన పురి, బోధన పురి, భక్తి పురం, చక్ర పురం అనే పేర్లు ఉండేవనీ మహాభారతంలోని 'బకాసుర వధ' ఘట్టం ఇక్కడే జరిగిందని ఈ రచన వల్ల తేటతెల్లమవుతోంది. కాగా ఈ నగరంలో పంపన చాలా కాలం నివాసం ఉన్నట్లు తృతీయాశ్వాసం లోని పద్యాలలో తన వ్యక్తిగత అనుభవాన్ని కూడా తెలియజేస్తాడు. పంపనకు ఎన్నో బిరుదులు ఉన్నాయి. అందులో ఒక బిరుదు 'కవిత గుణార్ణవ'. అయితే అప్పట్లో వ్యక్తులు బతికున్న, చనిపోయినవారి పేరిట దేవాలయాలను, చెరువులను నిర్మించే సంప్రదాయం ఉండేది. పోదన పురి లోని తామ్ర శాసనంలో పంపన గురించి, అక్కడ నిర్మించిన తటాకం గురించి 'కవితా గుణార్ణవ తటాకం' అనే పేరుతో ప్రస్తావించడం జరిగింది. అంటే పంపన మరణానంతరం పోదన పురిలో ఆయన పేరిట చెరువు నిర్మాణం జరిగిందని భావించవచ్చు అని చరిత్రకారుల అభిప్రాయం. దీన్నిబట్టి పంపనకు బోధన్‌తో చెరపలేని అనుబంధం ఉన్నదని నిరూపణ అవుతున్నది. పై పరిశీలనల ఆధారంగా తెలుగు సాహిత్య చరిత్రలో నన్నయ కన్నా శతాబ్ద కాలం ముందే తెలంగాణా సాహిత్య చరిత్ర మొగ్గ తొడిగిందని, తెలంగాణ తొలి కవిగా పంపన నిలుస్తున్నాడని చెప్పవచ్చు.

# సీఎం రేవంత్ రెడ్డి హోలీ శుభాకాంక్షలు

**- 9 సహజ రంగులు వాడండి.. చర్మాన్ని కాపాడుకోండి**
**- లేదంటే కళ్లు, చర్మంపై ప్రభావం చూపెడుతుంది**
**- హోలీ నిర్వహణపై నిపుణుల హెచ్చరిక రంగుల పండుగలో ఈ జాగ్రత్తలు పాటిస్తే సేఫ్ అంటున్న వైద్యులు**
**- నేడు దేశ వ్యాప్తంగా హోలీ సందడి**
**- చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రంగుల పండుగ**

తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోలీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోలీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోలీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు.

సహజ రంగులు వాడండి. చర్మాన్ని కాపాడుకోండి: నిపుణులు హోలీ అంటే కేవలం పండుగ కాదు, అది ఒక ఫీలింగ్! ఒక వైబ్! ఒక కలర్ బ్లాస్ట్. చెడుపై మంచి గెలిచిందనే సింబల్గా మొదలైన ఈ పండుగ దానితో పాటు ఇప్పుడు ఫ్రెండ్షిప్, ఫన్కు సింబల్గా మారిపోయింది. ఒక రోజైనా 'ఆల్ టెన్షన్స్ ఆఫ్ – హ్యాపీనెస్ ఆన్' మోడ్లోకి వెళ్లిపోతారు. అయితే ఈ సంబురంలోనే ప్రమాదం సైతంపొంచి ఉంది. ఆ ప్రమాదం ఏంటి ? పండుగ నేపథ్యం ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా సందడి : వసంత ఋతువు వచ్చిందంటే ప్రకృతి కొత్త రంగులతో అలరారుతుంది. అదే రంగుల సందడిని మన సంస్కృతిలోకి తీసుకొచ్చిన హోలీ పండుగ. చెడుపై మంచి గెలిచిన జ్ఞాపకంగా జరుపుకునే ఈ పండుగకు పురాణాలలో విశేష ప్రాధాన్యం ఉంది. భక్త ప్రహ్లాదుడి భక్తి, హోలిక దహనం కథ మనకు ధర్మం ఎప్పటికీ నిలుస్తుందనే సందేశం ఇస్తుంది. భారత్ ఆద్యంతం హోలీ ఆనంద తరంగాలు పంచుతుంది. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగిపోయే అపురూపమైన పండుగ ఇది. మనసుల మధ్య దూరాలను చెరిపేలా : హోలీ అంటే రంగుల హరివిల్లు. ఉదయం నుంచే స్నేహితులు, కుటుంబ సభ్యులు పరస్పరం రంగులు రాసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. నీటి బెలూన్లు, పిచ్కారీలతో పిల్లల సందడి వేరేలా ఉంటుంది. కొందరు పూలతో చేసిన సహజ రంగులను ఉపయోగిస్తారు. పూలు, పసుపు, కుంకుమ వంటి సహజ వనరులతో తయారైన రంగులు చర్మానికి హానికరం కావు, ప్రేమతో రాసిన రంగు మనసులను దగ్గర చేస్తుందనే నమ్మకంతో ఈ పండుగను జరుపుతారు. మనసుల మధ్య దూరాలను చెరిపేసేందుకు సమాజం ఈ పండుగను నడిపిస్తుంది అనేది జన నానుడి. పిల్లల చర్మంపై ఈ ప్రభావం : ఆధునిక కాలంలో రసాయనాలతో తయారైన రంగులు ఆరోగ్యానికి హానికరం అవుతున్నాయి. తక్కువ ధరకు లభించే ఈ రంగుల్లో సీసం, క్రోమియం వంటి హానికర లోహాలు ఉండే అవకాశం ఉంది. ఇవి చర్మ అలర్జీలు, కంటి సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులకు దారితీస్తాయి. పిల్లల సున్నితమైన చర్మంపై ఈ ప్రభావం మరింత తీవ్రమవుతుంది. ఆనందం కోసం వేసుకునే రంగు ఆరోగ్యాన్ని పాడు చేయవద్దని వైద్యులు సూచిస్తున్నారు. సహజ రంగులనే వినియోగిద్దాం: సురక్షిత హోలీ కోసం సహజ రంగులనే ఉపయోగించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఇంట్లోనే పసుపు, కుంకుమ, చందనం, పూల పొడి వంటివాటితో రంగులు తయారు చేసుకోవచ్చు. చర్మానికి నూనె రాసుకోవడం, కళ్లకు గాగుల్స్, జుట్టుకు కవర్ ఉపయోగిస్తే రక్షణ ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలని సూచిస్తున్నారు. హోలీ మన సంస్కృతి, మన ఆనందం, మన ఆరోగ్యం దాంతో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యత కూడా అని గుర్తించి జాగ్రత్తగా పండుగ జరుపుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. "హోలీ పండగను దేశవ్యాప్తంగా పిల్లల నుంచి పెద్దలదాకా అంతా కలిసి సంతోషంగా జరుపుకుంటారు. ఈ పండగ రోజున రంగులు చల్లుకోవడం ఆనవాయితీ. దీనికోసం ప్రతి ఒక్కరూ సహజమైన రంగులను వాడాలి. రసాయనలతో కూడిన వాటిని వినియోగించరాదు. ఈ తరహా రంగుల వల్ల చర్మ సంబంధ వ్యాధులు, స్కిన్ క్యాన్సర్ వంటివి వచ్చే ప్రమాదముంది. శ్వాస సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దీనితో పాటు ఈ రంగులు కళ్లో పడితే దృష్టి సమస్యలు కూడా రావచ్చు. దీనిని దృష్టిలో ఉంచుకుని కళ్లలో పడిన వెంటనే నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. అప్పటికీ సమస్యగా అనిపిస్తే ఆసుపత్రికి వెళ్లాలి." అని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజలింగం అన్నారు.

# గల్ఫ్లో బాంబుల వర్షం

**- తెలంగాణలోని వలసకార్మికుల కుటుంబాల్లో అలజడి పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా తెలంగాణలో అలజడి - నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు సుమారు 75 వేలు**
**- క్షేమ సమాచారం తెలియక ప్రశ్నార్థకంలో కుటుంబీకులు**

పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీని ప్రభావం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలపై పడుతోంది. జామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సుమారు 75 వేలకు పైగా ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. ఇరాన్తో అమెరికా కూటమి మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి కుటుంబ సభ్యులు క్షణమొక యుగంలా గడుపుతున్నారు. తమ వారి యోగక్షేమాల సమాచారం కోసం తల్లడిల్లుతున్నారు. తమ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నారు. వీరంతా ఏం చేస్తున్నారంటే: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి వెళ్లినవారు ఎక్కువగా భవన నిర్మాణ కార్మికులుగు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంకొందరు ఇంటిపనులు చేసే వారిగా, డ్రైవర్లుగా, సహాయకులుగా, హోటళ్లలో క్లీనర్లుగా మరికొందరు సాఫ్ట్వేర్ ఉద్యోగాలుగా ఆయా దేశాల్లో ఉంటున్నారు. స్వస్థలాలకు వెళ్లాలని తాపత్రయం : గల్ఫ్ దేశాలకు కార్మికులుగా వెళ్లివారి కళ్లముందే బాంబుల వర్షం కురియడంతో వారిలో ఒక్కసారిగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారంతా స్వస్థలాలకు వచ్చేందుకు తాపత్రయపడుతున్నారు. అయితే ఆయా దేశాల్లో గగనతలం మూసి వేయడంతో ఎటూవెళ్లలేని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇళ్లకు వద్దామనుకుంటే విమాన సర్వీసులన్నీ రద్దయ్యాయి. మరి కొందరికి ఇళ్లకు చేరుకునేందుకు సరిపడ నగదు లేదు. ఇలాంటి అనుకోని విపత్తు రావడంతో ఏం చేయాలో తోచక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ యుద్ధపరిణామం వారి కుటుంబాల భవిష్యత్తును ప్రశ్నార్థకం లోకి నెట్టేసింది. వలస వెళ్లిన వారు తమ క్షేమ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ల ద్వారా, సోషల్ మీడియా సాయంతో తెలిపే ప్రయత్నాలు చేస్తున్నారు. వంద మీటర్ల దూరంలోనే బాంబు : దుబాయ్ విమానాశ్రయానికి దగ్గరలో కామారెడ్డికి చెందిన వంగ బాల్రెడ్డి ఓ మాల్లో పనిచేస్తున్నారు. దీనికి దగ్గరలోనే ఓ సైనిక స్థావరం ఉంది. అయితే బాల్రెడ్డి పనిచేస్తున్న మాల్కు సుమారు వంద మీటర్ల దూరంలోనే ఓ బాంబు పేలింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దేవుడిపైనా భారం వేసి బతుకుతున్నామని బాల్రెడ్డి కామారెడ్డిలో ఉన్న తన బంధువులతో ఫోన్లో పేర్కొన్నారు. సమాచారం తెలుసుకుంటున్నాం: చంద్రంగౌడ్ అనే వ్యక్తి దుబాయిలో పని చేస్తున్నాడని అతడి అన్నయ్య గోరంట్ల భాస్కరౌడ్ తెలిపారు. అతడు పనిచేస్తున్న ప్రాంతానికి దగ్గరలోనే బనియస్లో సైనికి స్థావరాలు ఉన్నాయని తెలిపారు. అక్కడే ఇదివరకు రెండుసార్లు బాంబు పేలుళ్లు జరిగాయని చెప్పారు. ప్రస్తుతానికి చంద్రంగౌడ్ కంపెనీ క్యాంపులో ఉన్నాడనీ ఆ ప్రాంతంలో సిగ్నల్స్ను నిలిపివేశారని అన్నారు. తమ్ముడి భద్రతపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వివరించారు. "మా తమ్ముడు చంద్రంగౌడ్ దుబాయిలో పని చేస్తున్నాడు. అతడు పనిచేస్తున్న ప్రాంతానికి దగ్గరలోనే బనియస్లో సైనికి స్థావరాలు ఉన్నాయి. అక్కడే ఇదివరకు రెండు సార్లు బాంబు పేలుళ్లు జరిగాయి. ప్రస్తుతానికి మా తమ్ముడు కంపెనీ క్యాంపులో ఉన్నాడు. ఆ ప్రాంతంలో సిగ్నల్స్ను నిలిపివేస్తారని చెప్పారట. తమ్ముడి భద్రతపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నాం." – గోరంట్ల భాస్కర్గౌడ్, మాచారెడ్డి సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు చర్యలు: ఇరాన్, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలిని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. ఆయా దేశాల్లో భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలను పాటించాలని సూచించారు. తెలంగాణవాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. వలస కార్మికుల వివరాలు: నిజామాబాద్ జిల్లా నుంచి సుమారు 50 వేల మంది ఉన్నారు. కామారెడ్డి జిల్లా నుంచి సుమారు 30 వేల మంది ఉన్నారు. వీరంతా దుబాయ్, కువైట్, బహ్రెయిన్, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, ఖతార్, మస్కట్ ప్రాంతాలకు వలస వెళ్లారు.

# రెండున్నరేళ్లయినా హామీలు అమలు కావా?

**- తెలంగాణ వచ్చిన రాహుల్ రేవంత్ని నిలదీయరెందుకు?**
**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా ప్రశ్నల వర్షం**

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిస్తున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎక్స్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. తెలంగాణ నిరుద్యోగుల బాధలు పట్టించుకోరా అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగించేందుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. ఇవాళ తెలంగాణకు వచ్చారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో హాజరయ్యారు. అయితే రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చిన వేళ.. తెలంగాణ జాగృతి చీఫ్ కవిత.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు సంధించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై రాహుల్ గాంధీని కవిత నిలదీశారు. ఈ సందర్భంగా ట్వీట్ చేసిన కవిత.. రాహుల్ గాంధీ జీ.. దో లాక్ నౌకరీ దో. తెలంగాణలో కాంగ్రెసు గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మీరు హామీ ఇచ్చి రెండున్నరేళ్లు అయ్యింది. డీసీసీ అధ్యక్షుల శిక్షణ కోసం తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీ గారు మీ హామీని నమ్మి శిక్ష అనుభవిస్తున్న మా నిరుద్యోగుల గోడు మీకు పట్టదా. మీ పార్టీ గద్దెనెక్కడానికి నిచ్చెనమెట్లుగా నిలిచిన యువత ఆశలు, ఆకాంక్షలను చిదిమేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని అడిగితే పోలీసులతో అణచి వేస్తున్నారు. యూత్ డిక్లరేషన్ బోగస్ గా మారింది.. జాబ్ క్యాలెండర్ పత్తా లేదు.. కాంగ్రెస్ అంటేనే మోసం.. వంచన అనే మాటను నిలబెట్టుకున్నారు. రాహుల్ జీ ఇది పోరాటాల పురిటిగడ్డ.. మీ హామీని నిలబెట్టుకోండి.. 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీని అమలు చేయించండి' అని పేర్కొన్నారు. ఇక పీఏసీ సమావేశంలో రాహుల్ గాంధీతోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు.. పార్టీ చేపట్టే కార్యక్రమాల నిర్వహణ సహా అనేక అంశాలపై హస్తం పార్టీ నేతలతో రాహుల్ గాంధీ చర్చలు జరిపారు. గత 9 రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ట్రైనింగ్ శిబిరం కొనసాగుతోంది. ఇవాళ జరిగే ముగింపు సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, నేతలకు రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేయనున్నారు.

# ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమ్మె కు సంఘీభావం

## తెలిపిన కేంద్ర విద్యాలయం టాటా ఏసీ డ్రైవర్స్ యూనియన్

**- 15 వ రోజు కి చేరిన సమ్మె**
**- ఈరోజు ఒంటి కాలు మీద నిరసన వ్యక్తం చేయడం జరిగింది**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 03.



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ......ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమ్మె కు సంఘీభావం తెలిపేందుకు అలుగునూర్ వద్ద ఉన్న కేంద్ర విద్యాలయం టాటా ఏసీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) సంఘీభావం తెలిపారు, ఈరోజు ఒంటి కాలు పైన నిరసన వ్యక్తం చేయడం జరిగింది, జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ట్రాన్స్పోర్ట్ రంగాలు సిఐటియు అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు మద్దతు తెలిపాలని అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ పబ్లిక్ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ అడ్డాల పైన సంఘీభావం తెలుపాలని తెలియజేశారు,ఏషియన్ పెయింట్ గోదాంలో వెంకట్ లాజిస్టిక్ దుబ్బ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వద్ద 10 సంవత్సరాల నుండి 60 మంది డ్రైవర్స్ తమ సొంత వాహనాలు పెట్టీ సరఫరా పనితో పాటు హమాలి లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్నారని, గుర్తింపు లేదని గుర్తింపు కార్డులు ఇవ్వాలని,60 వాహనాలకు అగ్రిమెంట్ వెంటనే చేయాలని, డ్రైవర్లకు 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, కోరారు సమస్యలు పరిష్కరించని యజమాన్యాల మొండి వైఖరి నశించాలని నినాదించారు,యూనియన్ జిల్లా అధ్యక్షులు కామల్ల మహిపాల్ మాట్లాడుతూ.. మా డ్రైవర్ల సమ్మె ఈ రోజుతో 15 వ రోజు కి చేరుకుంది సమ్మె డిమాండ్ల పట్ల యజమాన్యం మొండిగా వ్యవహరిస్తున్న ది ఇతర జిల్లాలలో ఉన్నటువంటి ఏషియన్ పెయింట్ గోదాములలో డ్రైవర్లకు లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు చెల్లిస్తున్నారు , ఏషియన్ పెయింట్ కంపెనీ వాళ్ళు హమాలి కిలోమీటర్స్, డ్రైవర్లకు బెటా ,అన్ని సౌకర్యాలు అందిస్తున్నారు, కాని కరీంనగర్ జిల్లాలో ఉన్న ఏషియన్ పెయింట్ గోదాము మేనేజర్ వీరేందర్ రెడ్డి మాకు ఎలాంటి హమాలి చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడు, ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ డ్రైవర్లకు ఏసియన్ పెయింట్స్ కంపెనీ వాళ్ళు కల్పిస్తున్న అనేక సౌకర్యాలు మాకు అందించకుండా తీరని అన్యాయానికి గురి చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు , మా యొక్క సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు ఆధ్వర్యంలో ళన పోరాటాలు చాలా పెద్ద ఎత్తున జరుపుతామని హెచ్చరించారు ఆందోళన అట్లాగే డ్రైవర్లకు 10 లక్షలు ప్రమాద భీమా ఏసియన్ పెయింట్ కంపెనీ బాధ్యత తీసుకోని చేయించాలని కోరారు,ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కీసర మల్లేశం,కోశాధికారి ఉత్తమల్ల వెంకటేశ్ , సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, కేంద్ర విద్యాలయం టాటా ఏసీ డ్రైవర్స్ యూనియన్, అధ్యక్షులు జి, శ్రీనివాస్, కార్యదర్శి లింగాన్న, కోశాధికారి బాలరాజు, ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, అనిల్ , రాజశేఖర్, ఏ రవి ,కే .మహేష్ ఏ. రమేష్ సిహెచ్. రాజేష్, మహేష్, విజయ్ ,వెంకటేష్ ,శ్రీనివాస్, నరేష్, మధు, రాజు, రమేష్, సంపత్, మారుతి ,రవి ,మొగిలి, మహేష్, గోపి, దేవేందర్, కళాధర్ ,శ్రీకాంత్ విజయ్, రాజు, మోహన్, రాజశేఖర్ , తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనం నడిపిన 17 మందికి రూ.1,63,000/- జరిమానా.

**- ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష**

మేకార్తి దినపత్రిక మార్చి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 17 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 17 మంది వ్యక్తులలో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష మిగతా 16 మందికి రూ. 1,63,000/- జరిమానా విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఒక్కొక్కరికి రూ. 5000/- చొప్పున ఇద్దరికీ రూ. 10,000/- జరిమాన విధించినారు.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు ఉల్లెం యాదగిరి , వయసు 41 సం, వృత్తి. కూలీ , నివాసం నాగిరెడ్డిపల్లి గ్రా, కొండపాక మండలం సిద్దిపేట జిల్లా . మూడు రోజులు జైలు విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల




జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వీధి కుక్కల బీభత్సం

**- 25 మందికి గాయాలు**
**- బాధితులకు అండగా నిలిచిన 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత - అజయ్**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 03 వేములవాడ




వేములవాడ పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం ప్రజల్లో తీవ్ర భయాందోళనలను కలిగిస్తోంది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు జరిగిన వరుస ఘటనల్లో సుమారు 25 మందికి పైగా స్థానికులపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది
ప్రత్యేకంగా 22వ వార్డు పరిధిలోని బద్ది పోచమ్మ వీధి, అర్బన్ కాలనీ, సుభాష్ నగర్, ధోబి ఘాట్, మార్కెట్ ప్రాంతాల్లో కుక్కల దాడులు అధికంగా నమోదయ్యాయి. ఒక్కసారిగా గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పాదచారులు, మహిళలు, చిన్నారులపై దాడి చేయడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.
ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పప్పుల మమత అజయ్ తక్షణమే స్పందించారు. గాయపడిన బాధితులను స్వయంగా ఆటోలో ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. బాధితులను పరామర్శిస్తూ అవసరమైన వైద్య సహాయం అందించేందుకు వైద్య సిబ్బందితో సమన్వయం చేశారు.అలాగే సమస్య తీవ్రతను లిప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపగా, పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కలను పట్టుకునే చర్యలు ప్రారంభమయ్యాయి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుక్కల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు.ఇదిలా ఉండగా పట్టణ ప్రజలు పిల్లలను బయటకు పంపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా తిరిగే కుక్కల సమాచారాన్ని వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# యుద్ధాలు ఆపండి - పేదరికాన్ని నిర్మూలించండి: పిన్నింటి స్టాన్లీ.

మేకార్తి దినపత్రిక మార్చి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ..

ప్రపంచ దేశాలు యుద్ధాల కోసం, విలాసాల కోసం కోట్లాది రూపాయలు తగలేయడం మానేసి, ఆ నిధులను పేదరిక నిర్మూలనకు ఖర్చు చేసినప్పుడే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని సామాజిక కార్యకర్త పిన్నింటి స్టాన్లీ అన్నారు.?ఇటీవల రోడ్డు పక్కన ఒక పేద కుమారుడు తన వృద్ధురాలైన తల్లిని నాలుగు పాత టైర్లతో స్వయంగా తయారు చేసుకున్న తోపుడు బండిపై కూర్చోబెట్టుకుని, పాత బాటిళ్లు, అట్టలు ఏరుకుంటూ జీవనం సాగించడం తనను కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తల్లి కొడుకుల ఆకలి తీర్చుకోవడానికి పడుతున్న కష్టాన్ని చూసి చలించిన స్టాన్లీ, వారికి అప్పటికప్పుడు టిఫిన్ చేయించి తన వంతు ఆర్థిక సాయం అందించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "ఒకవైపు సైన్స్ అద్భుతాలు చేస్తోందని మురిసిపోతున్నాం, మరోవైపు కనీసం తినడానికి తిండి లేక తోపుడు బండిపై తల్లిని మోస్తూ అట్టలు ఏరుకునే దీనస్థితిలో మనుషులు ఉండటం సమాజానికే సిగ్గుచేటు. యుద్ధాల కోసం చేసే ఖర్చులో ఒక చిన్న శాతం పేదల సంక్షేమానికి కేటాయించినా ఇలాంటి బతుకులు ఉండవు. పాలకులు, సమాజం కలిసికట్టుగా పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి" అని పిన్నింటి స్టాన్లీ పిలుపునిచ్చారు.



# వేములవాడ నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

మేకార్తి దినపత్రిక, మార్చ్ 03 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేర్యాల మున్సిపల్ చైర్మన్ కు సన్మానం.

మేకార్తి దినపత్రిక మార్చి 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మున్సిపల్ చైర్మెన్ గా ముస్త్యాల అరుణ బాల నర్సయ్య ఎన్నికైన సందర్భంగా సలాక్పూర్ గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా గడిపే మౌనిక అనిల్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల పట్టణం ప్రాంతము అభివృద్ధి ముందుకు సాగాలని, ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు.

# మా అనాధ వృద్ధాశ్రమంలో హోలీ సంబరాలు..




మేకార్తి దినపత్రిక మార్చి 3 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరితో కలిసి మంగళవారం రోజున హోలీ పండుగను ఆనందోత్సవాల నడుమ మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సగౌడ్ జరుపుకున్నారు. నర్సగౌడ్ మాట్లాడుతూ అశేష అనుభవంతో నిండి పండిన వృద్ధులను హోలీ సంబరాల తో సంతోషపెట్టడానికి ఈ రంగుల హోలిని జరిపి వారి ఆనందాన్ని పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అందరి జీవితాలలో చేరగని సంతోషాన్ని సంతృప్తిని నింపే హోలీ పండుగగా నిలవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ప్రారంబమైన సమావేశం



మేకార్తి దినపత్రిక, మార్చ్ 03

తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు అధ్యక్షతన ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సమావేశం. రాష్ట్రంలో మే 10 వతేదీ నుండి ప్రారంభం కానున్న సెన్సెస్ ఎన్యుమరేషన్ పై జరిపే ఏర్పాట్లపై సమీక్ష. హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్ , సంజయ్ కుమార్, ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా , రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ , సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ ప్రియాంక వ్షి పలువురు ఉన్నతాధికారులు, సెన్సెస్ అధికారులు

# ఘనంగా హోలీ పండగ వేడుకలు

**- జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు,సిబ్బందికి**
**- హోలీ పండుగ శుభాకాంక్షలు**
**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు**
**అధికారులు,సిబ్బందిలో స్టెప్పులతో ఉత్సాహాన్ని నింపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే**

మే కార్తి దినపత్రిక మార్చ్ 03 రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ నాగరాజు




జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐక్యత,కోత్త ఉత్సాహం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పోలీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు



మే కార్తీ దినపత్రిక మార్చ్ 3 కరీంనగర్ రూరల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి

ప్రతి ఇల్లు ఆనందం అనే రంగులతో కళకళలాడాలి,ప్రతి కుటుంబం ఐక్యత అనే రంగులతో మరింత బలపడాలి,ప్రతి హృదయం ఆశల కొత్త వెలుగుతో మరొక అందమైన రంగు దాల్చాలి...అనే బాటలో పిల్లలు పేద్దలు అందరూ ఘనంగా వేడుక జరుపుకుంటున్నరు.

# 3వ వార్డ్ కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు ను సన్మానించిన బురామియా తోట ప్రజలు.

మేకార్తి దినపత్రిక మార్చి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఇటీవల జరిగిన చేర్యాల మున్సిపల్ ఎన్నికలలో మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోమ్ము రాజేశ్వరి నర్సింగరావు విజయం పొందిన సందర్భంగా బురా మియా తోట ప్రజలు కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు ను ప్రేమ పూర్వకంగా ఆహ్వానించి, పూల దండలు వేసి శాలువాతో దంపతులను ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకు బూర మియా తోట ప్రజలకు ఎల్లవేళలా ఎప్పుడు రుణపడి ఉంటానని , మాకు సన్మానం చేసిన వారికి పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# హోలీ పండుగ రంగులతో ఆడపడుచుల సంబరాలు.

మేకార్తి దినపత్రిక మార్చి 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాల పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డ్ లో కాంగ్రెస్ మహిళా నాయకురాలు వంగ జయప్రద నాలుగవ వార్డు ప్రజలందరితో కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.రంగుల కేరింతల అనంతరం వారు మాట్లాడుతూ హోలీ పండుగ కామదహనంతో విజయానికి సంకేతం అని,ప్రతి హిందువు ఒకేరోజు జరుపుకునే పండుగ హోలీ అని అన్నారు.అలాగే గెలుపు ఓటమితో సంబంధం లేకుండా ప్రతి పనిలో ముందుంటానని,నాలుగో వార్డ్ ప్రజలంతా నా కుటుంబమేనని, కష్టసుఖాలలో ముందుంటూ అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు.హోలీ పండుగ నాలుగో వార్డు ప్రజలంతా కాంగ్రెస్ మహిళ నాయకురాలు వంగా జయప్రదతో ఆనంద సంబరాలతో గడిపారు.

# అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆత్మకూర్

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**- కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అండదండలతో ఆదర్శంగా అభివృద్ధి**
**- సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు**
**- 4 కోట్లతో ప్రతి ఇంటికి సోలార్ ఏర్పాటు**
**- గెలిచిన మూడు నెలల్లోనే 30 లక్షల రూ,సిసి రోడ్స్**
**- మరో 35 లక్షలతో ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ రోడ్లు**
**- 60 లక్షలతో ప్లాస్టిక్ చెత్త శు ధ్ధికరణ కేంద్రం**
**- గ్రామపంచాయతీ నిధులతో డ్రైనేజీలు**

మేకార్తి దినపత్రిక

గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఆత్మకూరు ప్రజలు ఆదరించి సర్పంచ్ గా రెండోసారి గెలిపించడంతో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి రాష్ట్రానికే ఆత్మకూర్ ను ఆదర్శంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అభివృద్ధి చేస్తున్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ 35 లక్షలతో ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ రోడ్లు ,బీసీ కాలనీ, ముదిరాజ్ కాలనీలలో 30 లక్షలు జనరల్ ఫండ్ నుండి సిమెంట్ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు.



అనంతరం సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆత్మకూరు ప్రజలు ఆదరించి సర్పంచిగా పర్వతగిరి రాజును గెలిపించారు.ఎంతో కష్టపడి ప్రభుత్వం నిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆదరించి రెండవసారి సర్పంచ్ గా గెలిపించడంతో మరింత బాధ్యతతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో 54 కోట్లతో ప్రతి ఇంటికి ఆత్మకూర్ గ్రామంలో సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించామన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ఇబ్బంది లేకుండా 60 లక్షలతో ప్లాస్టిక్ చెత్త శుద్ధికరణ ప్లాంటును ఏర్పాటు చేయించామని అన్నారు. గ్రామపంచాయతీ నిధులతో పలు కాలనీలలో సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేపిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అండదండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఆత్మకూరు గ్రామాన్ని జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆత్మకూర్ ప్రజల సహకారంతో ఆత్మకూరును ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ రాజు అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి




కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ (ఇంఛార్జి) చంద్రావతి లతో కలిసి అదనపు కలెక్టరు (153) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (53) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జేత్వాన్ బుద్ధ విహార్ లో సత్యాగ్రహ దివస్

మేకార్తి దినపత్రిక



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో సోమవారం అంబేద్కర్ సంఘం , భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో అంబేద్కర్ రామ్ మందీర్ దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.1930 మార్చి 2న మహారాష్ట్ర లోని నాసిక్ పట్టణంలో గల రామ మందిరంలో దళితులకు ప్రవేశాన్ని నిషేధించడంతో నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేలాది మంది అనుచరులతో కలిసి సత్యాగ్రహానికి పూనుకున్నారని, అనంతరం రామ మందిరం ప్రవేశాన్ని అనుమతించడం జరిగినది. దీంతో ఈ రోజును భారతదేశంలోని నలు మూళ్లల్లో సత్యగ్రహ దివస్ గా జరుపుకోవటం ఆనవాయతీ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, బి ఎస్ ఐ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రామ్టెంకి ప్రతాప్, నాయకులు ప్రకాష్ ఉప్రె,ప్రసాద్,నూతన్, దుర్గం స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కాముని దహనం

మేకార్తి దినపత్రిక



జోగిపేట పట్టణపురోహితుల సూచన మేరకు ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో10మరియు 11 వ వార్డు లో అనతిగా వస్తున్న ఆచారం ఆనవాయితీ ప్రకారం కాముని దహన కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో స్థానిక శ్రీ మాణిక్య ప్రభు మందిర్ కూడలి వద్ద ఆదివారం అర్ధరాత్రి ఆ వార్డు మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.గత దశాబ్దాల కాలంగా అదే కూడలిలో కాముని దహనం చేయడం ఆనవాయితీ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాముడీ దహనం చేయడం జరిగింది.వార్డుకు చెందిన పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు,బీర్ల శంకర్,ఉలువల సతీష్,వడ్ల నాగభూషణం,ఊస మాణిక్యం,ఎనాగేష్ మాసగౌని, రవి,జోగినాథ్, నాగరాజ్, మల్లేశం, రాముచందర్ ప్రభాకర్,సుధాకర్, శ్రీను,లడ్డు, పురుషోత్తం, మహేష్,అంజి, శివకుమార్,లక్ష్మణ్, సంతోష్,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ



మేకార్తి దినపత్రిక

నారాయణఖేడ్ పట్టణంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన దేశముఖ్ భాస్కర్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ , పీసీసీ సభ్యులు కే . శ్రీనివాస్ పాల్గొన్నారు.అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చారి,జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్, ఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, న్యావది చంద్రశేఖర్, న్యావది డ్యానియల్, సాయి చరణ్, కొండల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఎస్. వీరన్న,చామకురా పాండు తదితరులు కూడా హాజరయ్యారు.దేశముఖ్ భాస్కర్ తమ సేవా కాలంలో సమాజానికి అందించిన సేవలను కొనియాడుతూ నాయకులు అభినందనలు తెలిపారు. వారి జీవితంలో కొత్త అధ్యాయం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# కొమ్మాల జాతరకు కొండా మురళీధర్ రావుకు ఆహ్వానం

మేకార్తి దినపత్రిక



వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాల గుట్టపై ఉన్న కొమ్మాల గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రభ బండ్ల జాతర మహోత్సవానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. మంగళవారం (03-03-2026) సాయంత్రం 6 గంటలకు జాతర మహోత్సవం ఘనంగా ప్రారంభం కానుంది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్ రావు, కొండా సుష్మిత పటేల్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు అల్లం స్వష్ట దేవి--బాలకిషోర్ రెడ్డి దంపతులు, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్ పాల్గొన్నారు. జాతర సందర్భంగా ప్రభ బండ్ల వెలుగులు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల రద్దీతో కొమ్మాల గుట్ట సందడిగా మారనుంది. భక్తి శ్రద్ధలతో, వైభవంగా జాతరను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**- హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి**
**- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు**
**- ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

మేకార్తి దినపత్రిక
హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా,పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని,హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు.ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం,నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు.ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు,రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు




చేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.
పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో,సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీచేసిన :జిల్లా కలెక్టర్ అంకిత్.

మేకార్తి దినపత్రిక
జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ ) పరీక్షా కేంద్రం, తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల ( టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ) బాలుర విభాగంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు.పరీక్షలు నిబంధనల మేరకు, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు



బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ, ప్రశ్నపత్రాల రవాణా మరియు భద్రపరచడం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాయేందుకు తగిన డెస్కులు, సరైన లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ గణితశాస్త్రం పేపర్, వృక్షశాస్త్రం పేపర్ మరియు రాజకీయ శాస్త్రం పేపర్ పరీక్షలకు జనరల్ విభాగంలో 8,429 మంది, వృత్తిపర (వొకేషనల్) విభాగంలో 1,860 మంది కలిపి మొత్తం 10,289 మంది అభ్యర్థులకు హాజరు కేటాయించగా, అందులో 9,786 మంది హాజరై, 503 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు.పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణ, అప్రమత్తత మరియు పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదుపరి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ తనిఖీ లో సంభధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు నూతన మార్గం

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సుందరయ్య కాలనీ, ప్రాంతం నుండి అర్ధరాత్రులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తోలేటందుకు సన్నాహాలు చేస్తున్న వైనం. ఎన్నో సంవత్సరాలు రోడ్లు లేక సుందరయ్య కాలనీ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఇటీవల సారపాక సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గుగ్లోత్ కిషోర్ శివరాం నాయక్ సారపాక అంతటను సిసి రోడ్లతో సుందరంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో సుందరయ్య కాలనీలో ఉన్న ప్రతి వీధి వీధికి సిసి రోడ్లు వేయించిన ఘనత కిషోర్ శివరాం నాయక్ దే. సిసి రోడ్లు వచ్చాయని సంతోషంగా ఉన్న సుందరయ్య కాలనీ ప్రజలు... ఆ సంతోషం ఎంతోకాలం ఉండకుండానే అర్ధరాత్రులు అక్రమ ఇసుక రవాణా గత కొంతకాలంగా నిర్వహిస్తున్న క్రమంలో బీటలు మారుతున్న సిసి రోడ్లు అభివృద్ధికి సిసి రోడ్ల నిర్మాణం కోసమని గత కొంతకాలంగా ఇసుకను తోలుతున్న సుందరయ్య కాలనీ వాసులు మాత్రం అభివృద్ధికి ఆటంకం కలగకుండా ఉండేటందుకు అక్రమ ఇక తోలేవారికి అడ్డు చెప్పలేదు. ఇదే అదునుగా భావించిన కొందరు పక్కా ప్రణాళికతో అర్ధరాత్రులు.. భారీగా ట్రాక్టర్లు పెట్టి ఇసుక తోలేటందుకు సన్నాహాలు చేస్తున్నారు సిసి రోడ్లు పాడైపోతున్నాయి మళ్లీ ఏసే దిక్కుమాకు ఉండదు కొంతకాలమైనా సిసి రోడ్లు ఉండాలని స్థానిక వాసులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకుంటాం లేదంటే సారపాక సర్పంచ్ దగ్గరికి వెళ్లే విషయాన్ని తెలియజేస్తామని తెలియజేస్తున్నారు. సుందరయ్య కాలనీలో నివసించే ప్రజలందరూ కష్టాన్ని నమ్ముకుని ఏపూట గా పూట పని చేసుకుని జీవనం కొనసాగించేవారు పని చేసుకుని వచ్చి అర్ధరాత్రి సుఖంగా నిద్రిస్తామంటే అర్ధరాత్రులు ట్రాక్టర్ ల సౌండ్తో నిద్ర పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న సుందరయ్య కాలనీ ప్రజలు.. మండల రెవెన్యూ అధికారులు.. పోలీస్ అధికారులు... సారపాక సర్పంచ్ సుందరయ్య కాలనీ నుండి అంతరాత్రులు అక్రమ ఇసుక తోలకుండా అడ్డుకోవాలని వేడుకుంటున్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుడు రాజబోయిన రాము కన్నుమూత

**- కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నాగుర్ల వెంకటేశ్వర్లు**

మేకార్తి దినపత్రిక
గీసుగొండ మండలంలోని శాయంపేట హవేలీ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఉప సర్పంచ్ రాజబోయిన రాము కన్నుమూశారు. ఆయన మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. రాము పార్థివదేహానికి పరకాల నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర రైతు రుణవిమోచన కమిటీ మాజీ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రాముకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. పరకాల నియోజకవర్గంలోని ప్రతి టీఆర్ఎస్ కార్యకర్తకు, ప్రతి ఉద్యమకారుడికి కష్టం వచ్చినప్పుడు తాను ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంగర రవి, గీసుగొండ మాజీ జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మాజీ ఎంపీపీ ముంత కలావతి రాజయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల అధ్యక్షుడు సందేల సునిల్, రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎనుమాముల, మాజీ కమిటీ డైరెక్టర్లు గుర్రం రఘు, గోలి రాజయ్య, మాజీ



డీసీసీ సభ్యుడు దొంగల రమేష్, మాజీ కార్పొరేటర్ ల్యాడెళ్ల బాలు, ఉద్యమకారులు కొంగర స్వామి, పాషా, హాజార్ మున్నా, తుప్పరి పరుశురాము, మేడిపల్లి మోహన్, మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ దాడి రాజు, రాజబోయిన భిక్షపతి, కూనమల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాము సేవలను గ్రామస్తులు స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# 19వ డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచిపోనున్న డాక్టర్ స్వప్న

**- 19వ డివిజన్ గర్భిణీలకు ఉచిత డెలివరీ ప్రకటించిన కార్పొరేటర్ డాక్టర్ స్వప్న**

మేకార్తి దినపత్రిక
కొత్తగూడెం :కొత్తగూడెంలో ప్రముఖ డాక్టర్లుగా డాక్టర్ స్వప్న డాక్టర్ శంకర్ నాయకులు ప్రజలందరికీ సుపరిచితులే సేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి 19వ డివిజన్ నుండి మొట్టమొదటి కార్పోరేటర్



గా ఘనవిజయం సాధించి డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో దూసుకు వెళ్తున్న కార్పొరేటర్ స్వప్న మరో అడుగు ముందుకు వేసి 19వ డివిజన్ గర్భిణీ స్త్రీలకు ఉచిత డెలివరీ ప్రకటించి తండా డివిజన్ వాసుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేతావత్ స్వప్న. కొత్తగూడెం విద్యానగర్ మెయిన్ రోడ్డు లో న్యూ లైఫ్ హాస్పిటల్ నందు 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతవత్ స్వప్న భూక్య వెన్నెల అనే చిట్టి రామవరం తండ గ్రామస్తురాలకి ఉచితంగా డెలివరీ చేసినారు. ఈ సందర్భంగా 19వ డివిజన్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా డెలివరీ చేయబడుతుందని ఉచితంగా చేసే సేవలను 19వ డివిజన్లో ఉన్న గర్భిణీ స్త్రీలు అందరూ ఉపయోగించుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ స్వప్న శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేసినారు.

# లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే జారె

మేకార్తి దినపత్రిక



దమ్మపేట మండలం :లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు ఏ తరగతి చదువుతున్నారు భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారో తెలుసుకున్నారు కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంతమందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు ఈ పాఠశాలలో ఎమ్మెల్యే , వరలక్ష్మి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ప్రత్యేకత ఏమాత్రం చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరును పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు

# కొమ్మాల జాతరలో 24 గంటల వైద్య సేవలు

మేకార్తి దినపత్రిక
రేపటి నుంచి ప్రారంభమయ్యే కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు



చేస్తున్నారు. మార్చి 3 నుంచి మార్చి 7, 2026 వరకు ఐదు రోజుల పాటు 24 గంటల నిరంతర వైద్య సేవలు అందించనున్నారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ శిబిరాన్ని డాక్టర్ శౌర్య శరణ్య పర్యవేక్షిస్తుండగా, హెల్త్ సూపర్వైజర్ ఏ. కిరణ్ కుమార్ సమన్వయంతో గీసుగొండ పీహెచ్‌సీ సిబ్బంది సేవలు అందించనున్నారు. అవసరమైతే ఇతర మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకుని సేవలు విస్తరించేందుకు సిద్ధమయ్యారు. శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచారు. కుక్కకాటు, కోతికాటు వ్యాక్సిన్లు కూడా సిద్ధంగా ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం 108 అంబులెన్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. “భక్తుల ఆరోగ్యం మా బాధ్యత” అనే నినాదంతో వైద్య బృందం అప్రమత్తంగా పనిచేస్తోంది.

# రాహుల్ గాంధీకి చిన్నారి సునయన కాన్వాస్ చిత్రం బహూకరణ

మేకార్తి దినపత్రిక
వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాహుల్ గాంధీకి ప్రత్యేక కానుక అందజేశారు. గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామానికి



చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలెపాక సుమన్ కుమార్తె సునయన తన ప్రతిభతో కాన్వాస్‌పై గాంధీ కుటుంబ సభ్యుల చిత్రాన్ని ఆవిష్కరించింది. ఆ కళాఖండాన్ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ ఇనుగాలా వెంకట్రామ్ రెడ్డి తన సతీమణితో కలిసి రాహుల్ గాంధీకి అందజేశారు. చిన్నారి సునయన చిత్రకళను రాహుల్ గాంధీ ప్రశంసిస్తూ అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అన్మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డీఈ విజేందర్ రెడ్డికి వినతి పత్రం

మేకార్తి దినపత్రిక




తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం మరియు కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ సర్కిల్ ఆఫీస్ లో లంచ్ అవర్ నిరసన కార్యక్రమం తెలిపి అనంతరం డీఈ టెక్నికల్ విజేందర్ రెడ్డిని కలిసి అన్మాన్ కార్మికుల సమస్యలపై మెమోరాండం అందజేయడం జరిగింది. అనంతరం వరుణ్ గౌడ్ మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని సమాన పనులు చేస్తున్న కార్మికులకు న్యాయం జరగాలని, ట్రావెల్ అలవెన్సు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో 7114 మందిని ఏ విధంగా అయితే డిపార్ట్మెంట్లో విలీనం చేసుకుని కాంట్రాక్టు జూనియర్ లైన్మెన్ గా గుర్తించారనీ అదేవిధంగా ఇప్పుడు కూడా 1607 మంది అన్మాన్ కార్మికులను కాంట్రాక్టు జూనియర్ లైన్మెన్ గా డిపార్ట్మెంట్లో విలీనం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సంతోష్, రాజు, వాజిద్, రంజిత్, హన్మకొండ సర్కిల్ పరిధిలోని అన్మాన్ కార్మికులు పాల్గొన్నారు.

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ ఎస్ఎఫ్ఐ




మేకార్తి దినపత్రిక

సోమవారం ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో రౌత్ మనోహర్ జ్ఞాపకార్థంతో పరకాల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి చేతుల మీదుగా 40 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు కంపాస్ లు అందించారు అనంతరం ఎమ్మార్వో విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్ లో బాగా రాసి స్కూలుకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు అలాగే ఎగ్జామ్ రాసే ముందు విద్యార్థులు భయనీకి గురికాకుండా ధ్యారవంతంగా స్పష్టంగా రాయాలన్నారు ఈ కార్యక్రమంలో దామోదర్ గర్ల్స్ హై స్కూల్ ఇంచార్జ్ పద్మజ మేడం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యు డు బొజ్జ,హేమంత్ జిల్లా కమిటీ సభ్యుడు సాల్మన్ రాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన ఇనుగాల దంపతులు

మేకార్తి దినపత్రిక



వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో గత పది రోజులుగా జరుగుతున్న తెలుగు రాష్ట్రాల డీసీసీ (డీసీసీ) అధ్యక్షుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవం సోమవారం (ఫిబ్రవరి 21–మార్చి 2, 2026) ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి ఆయన గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వారి సతీమణి అవంతి రెడ్డి తో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గాంధీ కుటుంబానికి చెందిన ఒక అరుదైన పెయింటింగ్ జ్ఞాపికను రాహుల్ గాంధీకి అందజేశారు ఈ శిక్షణ తరగతులు "సంఘటన్ సృజన్ అభియాన్" పేరిట ఫిబ్రవరి 21న ప్రారంభమయ్యాయి. ఇందులో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 75 మంది డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్, ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

మేకార్తి దినపత్రిక



అందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా భార్గవి, డీఈవోగా ఆర్మాన్, ఎంఈఓ గా జ్యోతిక, కలెక్టర్గా అక్షిత, విద్యాశాఖ మంత్రిగా కౌశిక్, ఉపాధ్యాయులుగా మనీషా, రేణుక, వర్ష, సంకీర్తన, శ్రీ రామ్, విశ్వతేజ, లక్షిత్, నితిన్, మనోహర్, మల్లేష్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు రితిన్ రెడ్డి, సంగయ్య మరియు రవీందర్ పాల్గొన్నారు.

# సురక్షితంగా సంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలు జరుపుకుందాం

**– శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**– జిల్లా ఎస్పీ డి.జానకి,**

మేకార్తి దినపత్రిక



హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి, సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై లేదా ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్–100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం అందించాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల వద్ద స్నానాలు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు మరియు పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరపున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొమ్మాల జాతరకు పటిష్ట బందోబస్తు

**– 257 మంది సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ మళ్లింపులు అమలు**

మేకార్తి దినపత్రిక



రేపటినుంచి ప్రారంభమయ్యే కొమ్మాల జాతరకు పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద జరిగే జాతరకు భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు, డీసీపీ ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ పర్యవేక్షణలో బందోబస్తు అమలు చేస్తున్నారు. మొత్తం 2 ఏసీపీలు, 10 ఇన్‌స్పెక్టర్లు, 15 ఎస్ఐలు, 230 కానిస్టేబుళ్లు సహా 257 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేస్తున్నారు. మార్చి 3 సాయంత్రం 4 గంటల నుంచి మార్చి 4 రాత్రి వరకు వరంగల్ నర్సంపేట రహదారిపై వాహనాల రాకపోకలను మళ్లిస్తున్నారు. ప్రయాణికులు ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని వినియోగించాలి:మచ్చాపూర్ పల్లరిగూడ మొండ్రాయి కొత్తపల్లి ఉప్పరపల్లి కోనాపురం చెన్నారావుపేట నర్సంపేట కమాండ్ కంట్రోల్ 100 సీసీ కెమెరాలు జాతర ప్రాంతంలో దాదాపు 100 సీసీ కెమెరాలు, 360 డిగ్రీల కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది. ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి సర్వైలెన్స్ టీమ్‌లను రంగంలోకి దించారు. సిసిఎస్, క్రైమ్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేస్తాయి. అత్యవసర సేవలు సిద్ధం ఎండాకాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్‌లు సిద్ధంగా ఉంచారు. రెవెన్యూ, మెడికల్, ఎండోమెంట్స్, ఎలక్ట్రిసిటీ శాఖల సమన్వయంతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రభ బండ్ల నిర్వాహకులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఆర్మూర్ పట్టణం 15 వ వార్డు రాంనగర్‌లో కామ దహన కార్యక్రమం

మేకార్తి దినపత్రిక




ఆర్మూర్ పట్టణం 15 వ వార్డు రాంనగర్ లో కామ దహన కార్యక్రమం ఆర్మూర్ పట్టణంలోని 15 వ వార్డు రాంనగర్ కాలనీ లో రామ్ నగర్ అభివృధి కమిటీ ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా కామ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ మనిషి లో ఉన్న అర్షద్వర్గాలు అయినటువంటి కామ, క్రోధ, మోహ , లోభ, మధ , మాత్యాల్యాలని దహించి వేయాలని, ధర్మబద్ధంగా, నీతి నియమాలు పాటిస్తూ మన జీవితాన్ని రంగుల హరివిల్లు గా మార్చుకోవాలని , అదేవిధంగా ప్రతీ కుటుంబం నాచురల్ కలర్స్ వాడుతూ సుఖ సంతోషాలతో హోలీ పండగ జరుపుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో రోటరీ. మాజీ అధ్యక్షులు, విద్య లోటస్ పాఠశాలల అధినేత విద్య ప్రవీణ్ పవార్, దమంకర్ రవీందర్ , గోపి కిషన్ శర్మ, బరాడ్ నీరజ్, లింబగిరి స్వామి, కర్తన్ రవి, గోవింద రాజ స్వామి, కిషోర్ , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బుదరావుపేట గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ

మేకార్తి దినపత్రిక



ఖానాపురం మండల పరిధిలోని బుధరావుపే గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీటింగ్ జరిగినది. ఇట్టి సమావేశం లో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్ ని, సహాయ కార్యదర్శి గా కమ్మంపాటి చంద్రప్రకాష్ ని, ప్రచార కార్యదర్శి మరియు మీడియా ప్రతినిధిగా కోడి మల్లేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ పెసరు రాణీగోవర్ధనరెడ్డి, వార్డు సభ్యులు,బ్లాక్ నాయకులు గిరగాని నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ షాహెబ్, మండల కిషన్ షేల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్,మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకటేశ్వర్లు(పులి ),గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చెడిపాక యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నారగాని సమ్మయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ బానోత్ వీరన్న,సీనియర్ నాయకులు పసునూరి సోమయ్య,గుండు సాంబయ్య, సోమా వెంకన్న, మారగాని లింగయ్య,షేక్ యాకుబ్ పాషా,లకావత్ నర్సింహా,మాజీ వార్డు సభ్యులు, యూత్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఘనంగా

మేకార్తి దినపత్రిక



ఢిల్లీ బంజారా స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమేకాక, నేటి యువతకు ఆదర్శప్రాయ వ్యక్తిత్వమని పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమాజ హితానికే జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా సేవాలాల్ మహారాజ్‌ను కొనియాడారు. సమానత్వం, న్యాయం, సేవాభావం వంటి మానవీయ విలువలను ఆయన ప్రతిపాదించారని వివరించారు. రాజధాని ఢిల్లీలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బంజారా లిపి, చరిత్రలను పరిరక్షించి ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా అధ్యక్షుడు రాములు నాయక్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. జయంతి వేడుకలు భక్తి, ఉత్సాహ వాతావరణంలో కొనసాగాయి.

## లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే జారె

మేకార్తి దినపత్రిక



దమ్మపేట మండలం లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను గఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు ఏ తరగతి చదువుతున్నారు భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారో తెలుసుకున్నారు కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంతమందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు ఈ పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీమతి వరలక్ష్మి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ప్రత్యేకత ఏమాత్రం చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరును పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com